# నా అతిథి

మద్దాళి వెంకట్రామయ్య, ఎం. ఏ.

"ఏమిటోయ్! రేపు ప్రొద్దున మా యింటికి భోజనానికి రాకూడదూ?" అని నోరు జారి అనేశాను మా శంకర్‌తో.

"ఆహా! మహాసంతోషంతో, ఎన్నిగంటలకు?"

"పదకొండుగంటలు నీకు అనుకూలమేనా?"

"సరే, అంత ఆలస్య మవుతుం దటోయ్?"

శంకర్ వెళ్ళిపోతోంటే ఆ ట్టే కొంచెం సేపుచూస్తూ నిలబడిపోయాను. నేను చేసిన పొరబాటు అప్పటికిగాని స్ఫురించలేదు. అనవసరంగా మర్యాదకోసమని తొందరపడి శుద్ధ చవటవలె ప్రవర్తించానని అప్పటికి గుర్తుకొచ్చింది. అయిందేదో అయిపోయింది; ఇక పై సంగతి ఆలోచించాలి. ఇంతకూ మా ఆవిడ యేమంటుందో!

నిజం చెప్పాలిస్తే, నాభార్యకి యేస్నేహితుడినికాని భోజనానికి పిలవడమంటే బొత్తిగా గిట్టదు. ధరలన్నీ పెరిగిపోయి, అన్నానికే కరువు వచ్చిన యీ కాలంలో యెవ్వరినైనా భోజనానికి పిలవడమంటే శుద్ధశుంఠతనమని ఆవిడ అభిప్రాయం. ఇప్పటికే బండచాకిరీచేస్తూన్నాననీ, యింక యెంతమాత్రమూ అతిథులమూలకంగా అణుమాత్రమైనా తాను భారము నెత్తిన వేసుకోడానికి వీలులేదని ఆవిడవాదం. పైగా నాస్నేహితుల్లో ఒక్కడుకూడా తన యింటిలో వక పెసరట్టయినా చేయించుకొని తినగలిగినంత యోగ్యుడులేడని ఆమె మొండివాదం. అందువల్లనే నేనుకూడా యెవ్వడిని భోజనానికి ఆహ్వానించడమన్నమాటే అంటించుకోను.

కాని శంకర్ విషయంలోమాత్రము పప్పులో కాలేశాను. కాని పిలవకుండా యెలా తప్పించుకోగలను. ఎన్నోయేండ్లతర్వాత కలిసికొంటమాయెను. చిన్నప్పుడు బళ్ళో కలిసి చదువుకున్నవాళ్ళము. నాకు లెక్కలంటే బొత్తిగా బుఱ్ఱకెక్కవికాదు. పరీక్షాసమయంలో తాను వేసిన లెక్కలు కాకు చూపించి నన్ను మళ్లీ వెనకటి తరగతిలోనే చతికిలబడకుండా యెన్నోసార్లు తప్పించాడు మాశంకర్. అటువంటి స్నేహితుణ్ణి యెలా మరిచిపోగలను. పైగా మాటలసందర్భంలో తాను రోజూ వెధవహోటలు మెతుకులు తినలేక విసుగుపుట్టుతూందనికూడా చెప్పాడాయెను. మాటవరసకంటే పోనీ, అప్పుడైనా శంకర్ తాను రావడానికి వీలులేదని అంటాడేమోనని ఆశపడ్డాను; కాని నేను పిల్చిందే తడవుగా తనే ముందు కురికాడు.

ఈ కబురు మాఆవిడ చెవిలో యెలా చల్లగా పడేయడమా అని ఆలోచిస్తూ, యింటికివెళ్ళినా మామూలు యీసీచేరులో కూలబడ్డాను. చెప్పొద్దూ, మాఆవిడ కెప్పుడూ ముక్కుమీదుంటుంది కోపము. నేను యెంత చిన్నకార్యము తలపెట్టినా, ఆవిడ అనుమతియేగాక, మావదిన (వయసుమళ్ళిన విధవావిడ—యిద్దరూ నా అక్కకూతుళ్ళే లెండి) ఆమోదముకూడా లేనిదే, ఆపని సక్రమంగా జరగకుండేటంతక్లిష్టపరిస్థితి యేర్పడింది మా కుటుంబంలో.

నేను కుర్చీలో కూర్చొన్న కొద్దినిముషాల్లోగా, ఘా కుఱ్ఱాడు రాముతోకూడా నాభార్య ప్రవేశించింది.

ఆశ్చర్యాన్ని నటిస్తూ "మీరు యెక్కడికో బయటికివెళ్ళారనుకున్నానే" అంది.

"అవును. వెళ్ళాను" అన్నాను.

"ఏమీ సందడిలేకుండా. దొంగలా లోపలికి రావడంలో మీరెంత ఘనులండీ"

"అవును. నేను నిశ్శబ్దంగానే వచ్చాను" అన్నాను మొఖం చిట్లించుకొంటూ.

"ఎవ్వరైనా చూస్తే యేదో పెద్దయెత్తువేశే వచ్చారనుకుంటారు నిస్సందేహంగా" అంది నాటకారంభ మేమంత శుభప్రదంగా కనిపించలేదు.

"ఏం? ఎందుకొచ్చావు. ఏవన్నా కావాలా?"

# 1944 జూన్, జులై, ఆగష్టు నెలలలో ప్రజల ఉపయోగార్థం

# 2,200 టన్నుల ఇత్తడిసామగ్రి విడుదల చెయ్యబడింది



ఇత్తడి రేకులు యింకా విడుదల అవుతాయి అవి కంట్రోలు ధరలకు తప్పక దొరకేటందుకు నిర్మాతలు, వ్యాపారులు ఏర్పాటు చెయ్యబడ్డారు.

ఇత్తడి సామానుల ధరలు తగ్గేటట్టు చెయ్యడానికి కొంతమంది వ్యాపారస్థులకు ప్రభుత్వం మొత్తం 2,200 టన్నుల ఇత్తడిరేకులను 1944 జూన్, జూలై ఆగస్టు నెలలలో సప్లయిచేసింది. ఈ రేకులు సామానులుగా చెయ్యబడి, గవర్నమెంటు ఆమోదం పొందిన వ్యాపారస్థుల ద్వారా అమ్మబడుతున్నాయి. ఒక్కొక్క పాత్రవెలను దానిని తయారుచేసినవారు దానిపై అచ్చుకొట్టుతారు. ఈ ధరలు ఆయా పాత్రనుబట్టి పౌను ఒకటికి రూ. 2 లు మొదలు రూ. 2-4-0 మధ్యవుంటాయి. ప్రభుత్వం విడుదలచేసిన ఇత్తడి రేకులనుంచి తయారు చెయ్యబడినవికాక, మిగతా ఇత్తడి సామగ్రుల గరిష్ఠ ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధర పౌను ఒకటికి రూ. 2-9-0.

ఆమోదం పొందిన వ్యాపారస్థుల పేర్ల జాబితా 1944 జూన్ 12-వ తేదిన వెలువడిన ఇండియా ప్రభుత్వపు అత్యవసర గెజెట్టులో ప్రకటించబడింది. మేనేజర్, గవర్నమెంట్ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ, అని వ్రాసి దీనిని తెప్పించుకోవచ్చు. ఆమోదం పొందిన వర్తకుడెవరయినా యెక్కువ ధర తీసుకోడానికి ప్రయత్నిస్తే, అతనిపై జిల్లా మేజిస్ట్రేటుకు ఫిర్యాదు చెయ్యడానికి సంకోచించవద్దు.

## యదార్థాలు తెలుసుకోండి

## మీ హక్కులను కోరండి

ఇత్తడి సామగ్రికి నిర్ణయించబడిన ధరలకంటె ఎక్కువ చెల్లించవద్దు.

ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ, శాఖవారిచే ప్రకటింపబడినది.

AAA 1276 TG

అన్నాను సంభాషణను సక్రమమైన మార్గంలో నడిపిద్దామనే వుద్దేశ్యంతో.

"మీదగ్గరున్న బొమ్మలపుస్తకాల్లో వకటిలా పారెయ్యండి."

"నువ్వు యీమధ్య చిత్రకళమీద క్రొత్త అభిరుచి కలుగజేసుకొంటున్నావని నాకు సంతోషంగా వుందిసుమా."

"అది నాకు కాగు, కుఱ్ఱాడికి."

"ఒహో! అలాగా! అయితే నాదగ్గరవున్న వాటిలోకల్లా మంచిదిస్తాను. చిన్నపిల్లల మన స్తత్వము, వాళ్ళకేటువంటివస్తువులు అవసరమో నువ్వు చక్కగా గ్రహించగలవుసుమా" అని పొగడుతూ. మా రాముడిని ఎప్పుడూ దగ్గరకు రానివ్వని వాడినల్లా. అతిప్రేమపురస్సరంగా దగ్గరకులాగాను. మారాముడిని గారాబము చెయ్యడమంటే మా ఆవిడకు మహాయిష్టము లెండి.

తర్వాత. మాఆవిడ అక్కడినుంచి నిష్క్రమించబోతోంటే. నేను చివరకు మనస్సులో వున్నదికాస్తా కక్కి వేయడానికి నిశ్చయించాను.

"రేపు మా ఆఫీసుకు సెలవు తెలుసా" అని వుపోద్ఘాతము సాగించాను.

"నాకు తెలుసు" అని కటువుగా జవాబిచ్చింది.

"నువ్వు రేపు వంట సావకాశంగా చెయ్యొచ్చు"

"నే నంతకుముందు యేమీ త్వరపడి చేయదలచుకోలేదు"

"అనవసరంగా నీ దేహాన్ని అలసటపెట్టుకోకు. ప్రతిపనీకూడా సావకాశంగా నీకు అనుకూలంగా వున్నప్పుడే చెయ్యిసుమా!"

"ఈవాళ మీధోరణి చూస్తోంటే చాలా ఆశ్చర్యంగావుందే!"

"ఆ, ఏమీ లేదు. నువ్వు వొకప్పుడున్నంత దార్ఢ్యవంతురాలివి కాదు. దేహంలో ఇదివరకున్న శక్తి, జిగిబిగి పూర్తిగా సడలిపోయింది. ఇకమీదట నీ ఆరోగ్యాన్ని గురించి చాలా శ్రద్ధ తీసుకుంటాను. రేపు నువ్వు 11 గంటలకు వంటచేసినా ఫరవాలేదు."

"ఊ, అంతేనా వుపన్యాసము, ఇంకా..."

"ఇంకేమీ లేదు, నా స్నేహితు డొకడు..."

"తడబడకుండా యేదో వున్నది కక్కెయ్యండి"

"నా స్నేహితు డొకడు భోజనాని కొస్తూన్నాడు."

"ఎప్పుడూ?"

"రేపు 11 గంటలకు."

"ఆయన్నెవరు రమ్మన్నారు?"

"నేనే, యింకెవరు రమ్మంటారు!"

"ఎందుకు రమ్మన్నారు?"

"............"

"ఇందాకా మీరింత సేపటినుంచి, నా మన స్తత్వాన్ని గురించి పొగడ్తలు, నా ఆరోగ్యాన్ని గురించి అమిత ఆందోళన కనపరచటం! మీ ధోరణి మారినప్పటినుంచీ నేనిటువంటి కిటుకేదో వుందనే అనుమానపడ్డాను. పెళ్ళాన్నికూడా మోసపుచ్చటం! ఎంతకు పాల్పడ్డారండీ?"

నిస్పృహతో ఒక్కసారి ఆకాశంవేపు చూస్తూ, నిస్సహాయుడినై చేరగిలపడ్డాను.

ఈ లోపుగా పెరట్లో యెక్కడో పని చేసుకుంటూన్న మా వదినగారు కూడా పరుగెత్తి వచ్చింది. కయ్యానికి యెప్పుడైనా మా ఆవిడ కాలు దువ్వితే, యెప్పుడూ మా వదినగారు కూడా లంఘిస్తుంది.

"ఈయన మన మనకున్నదంతా ఒక్క నిముషంలో పాడుచేశారు" అని మా ఆవిడ మొదలెట్టింది అక్కతో.

"ఎప్పుడూ యింతేనే వీడు, పానకంలో పుడకలాగు! ఏంచేశాడేమిటి యీసారి?"

"మనం రేపు శెలవు కదా, ప్రొద్దున 10 గంటలకు సినీమాకు వెళ్దామనుకున్నామా! ఈయన మన మనుకున్నదంతా పటాపంచలు చేశారు."

"అందులో ఆశ్చర్య మేముంది! మనం యిదివర కనుక్కున్న పనుల్లో ఏది సవ్యంగా జరిగింది? మనం తలపెట్టినదల్లా మీవారు కూడా చెయ్యిపెట్టడంవల్ల ప్రతిదీ ధ్వంసం కావడమే కదా! ఇంతకూ యేం చేశాడేమిటి యిప్పుడు?"

"ఈనగారి స్నేహితు డొకడిని రేపు ప్రొద్దున భోజనానికి ఆహ్వానించారుట."

"ఎవడో పనీ పాటాలేక వీధుల్లో తిరిగే బైరాగిగా డయ్యుంటాడు."

"అంతగాక మరి కింకెవ్వరు దొరుకుతారు! ఇంతకూ మనమేం చెయ్యడం" అని నిటూర్పు విడుస్తూ గోడకు చేరగిలబడింది.

మా వదినగారిది సమయస్ఫూర్తిగల బుద్ధి కాబట్టి వెంటనే అందుకుంది.

"అమ్మాయి, ఇలా చూడు. ఇప్పటికైనా మనం యీ మనిషికి అడ్డం తగిలి, మనం కూడా

మనుష్యుల మేనని తెలియజెయ్యాలి. ఇన్ని రోజులూ తనదే పై చెయ్యిగా జరుపుకుంటూ వచ్చాడు; మన కష్టాలు తన సుఖాలుగా మన చాకిరీ అంతా తన విశ్రాంతిగా, మన శత్రువులే తన మిత్రులుగా చూసుకున్నాడు ఏమంటావు"

"అవునక్కా!" అని తనూరాగం కలిపింది.

"ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, ఈయన స్నేహితుడి సత్కారంతో మనమేమీ కలుగజేసుకోగూడదు. మన మనుకున్న ప్రకారం రేపు పొద్దున సినీమాకి వెళ్ళి తీరాలి."

నా మొహమంతా ముచ్చెమటలు పొయటం మొదలెట్టింది. ఈ ఆడవాళ్లు అనుకొన్నంత పనీ జరిపి తీరుతారన్న భయం నన్నావేశించింది. కాని ప్రాధేయపడ్డంవల్ల ప్రయోజన ముండక పోదని, మళ్ళీ మొదలెట్టాను.

"ఈ స్నేహితుడూ నేను చిన్నప్పుడు ఒకటిగా కలిసి చదువుకొన్నవాళ్ళము. అందువల్ల యించుమించు పది సంవత్సరాలైన తర్వాత యిప్పుడు కలుసుకున్నాము కదా అని భోజనానికి పిలవటం తప్పనిసరి అయింది."

"ఆ బడి వెలగబెట్టినట్లే వుండియుంటుంది" అని వెంటనే వచ్చింది సమాధానం.

"నాకు చిన్నప్పుడు తన ఆన్సరు పుస్తకం చూపెట్టి, నన్ను యెన్నోసార్లు పై తరగతిలోకి నెట్టించాడు."

"చెప్పుకోడానికి అవమానంకూడా లేదు!"

"అయితే యింతకీ రేపు వంట చెయ్యరన్న మాటట?"

"అవును" అని యేకకంఠంతో జవాబిచ్చారు.

"మరి నా భోజనానికైనా మీరేదైనా సదుపాయం ఆలోచించి యుండాలి కదా?

"మీరు యీ పూటకు మాత్రం యెట్లో నడుపుకుంటా రనుకున్నాము.

"మరి మీ భోజనం సంగతో!"

"మా స్నేహితురాలొకతె ఇంట్లో భోజనం చెయ్యదల్చుకొన్నాము."

"మరేం చెయ్యడం, నా స్నేహితుడు రేపు తప్పక వస్తాడు"

"మేమేం ఆయన్ని పసుపుకుంకుమ పెట్టి పిలువలేదుగా!"

"నా పరువు మర్యాదల సంగతి యేం కావాలి?"

"ఒకప్పుడేది సలక్షణంగా ఏడిస్తేనా!"

"పోనీ, ఇంకెవరినయినా వంటచేయడాని కేర్పాటు చెయ్యి."

"వీలులేదు"

"అయితే యింకెవరు వంటచెయ్యటం?"

"మీరే."

వెధవ సలహా; కాని గత్యంతరం లేక పోయింది.

ఆ మరుసటిరోజున వంటయింట్లో నేను పడ్డ అవస్థ తల్చుకుంటే ఇప్పటికి నాకు యేడుపొస్తుంది. తెల్లవారుఝామున 4 గంటలకేలేచి, అగ్గిపెట్టెకోసం తడుముకొని, పొయ్యి అంటించినా కాఫీ తయారు చేసుకునే సరికి 6 గంటలయింది. కాఫీ సేవించిన తర్వాత, నా వంట ప్రారంభించాను. 9 గంటలకి అన్నంలాంటి వస్తువేదో తయారయిందనుకునే సరికి, మా ఆవిడ దేనికో వంటింటిలో ప్రవేశించి ఉడ్డ బంకలా తయారయిందని ఓ రిమార్కు పారేసి తనదారిని తాను సినిమాకు వెళ్ళి పోయింది. తర్వాత యేదైనా కూర తయారు చెయ్యాలని సంకల్పించుకొన్నా. ఇంతలో 10 గంటలు కొట్టింది. కొన్ని క్షణాలు పొయ్యి మీద యెక్కువసేపుంచానో యేం ఖర్మమో, కూరంతా మాడులా తయారైంది. కాని పాకశాస్త్రంలో ఇదే నా ప్రథమ పరిచయం కాబట్టి ఫరవాలేదని సంతోషించాను. ఇంకో 15 నిమిషాల్లో పొయ్యిదగ్గర ఏదో వస్తువు తీయబోయేసరికి, రెండువేళ్లు బొబ్బలెక్కేట్టు కాలాయి ఇంక వంటచెయ్యడం అసాధ్యమనిపించింది. కాలిన వేళ్ళని రెంటిని వూదుకుంటూ వంటింట్లోంచి బయటకువడి శంకర్ కోసరం ఎదురు చూస్తూ కూర్చున్నాను. ఎలాగో వకలాగు ఆ ముద్దలాంటి అన్నంతోను, ఆ మాడిన కూరతోను శంకర్ సంతృప్తిపడాలికదా అని చాలా విచారించాను.

12 గంటలకల్లా వక కుఱ్ఱాడు వచ్చి చీటి ముక్కొకదాన్ని నా కందించాడు. అది శంకర్ వ్రాసినది. తన దూరపు బంధువు లెవరికో చాలా జబ్బుగా వుందని టెలిగ్రాం వచ్చినందువల్ల తాను 11 గంటల రైల్లో అకాంతరంగా వెళ్ళిపోవలసి వచ్చిందట!

[ఎం. ఏ. మజుందార్ వ్రాసిన 'Pickled Host' కు స్వేచ్ఛానువాదం.]